

పీటీవెంకటాపూర్‌లో హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ

## జడ్పీ నిధులతో అభివృద్ధి పనులు

జగదేవ్‌పూర్, అక్టోబర్ 5 : మండలంలోని పీటీవెంకటాపూర్, కొత్తపేట గ్రామాల్లో జడ్పీ నిధులతో సీసీ రోడ్డు పనులు, హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశామని జడ్పీటీసీ వంటేరు సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం పీటీవెంకటాపూర్ నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్ కల్పనాస్వామి, ఉపసర్పంచ్ వెంకట్‌గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వెంకటాపూర్‌తోపాటు కొత్తపేటలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. అనంతరం గొల్లపల్లి, కొత్తపేట, వెంకటాపూర్ గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలు అందజేశారు. కార్యక్రమంలో కొత్తపేట సర్పంచ్ వెంకట్‌రామ్‌రెడ్డి, కొండపోచమ్మ మాజీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఓటర్ల తుది జాబితా సిద్ధం

వర్గల్, అక్టోబర్ 5 : మండలంలోని ఆయా గ్రామాలకు ఓటరు నమోదుకు సంబంధించిన తుది జాబితాను గురువారం అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్ మాట్లాడుతూ మొత్తం 27 గ్రామ పంచాయతీల్లో 36 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల పేర్లు నమోదు చేశామన్నారు. ఓటర్ జాబితాపై ఏమైనా సందేహాలుంటే బూత్ లెవల్ ఆఫీసర్లకు తెలియజేయాలని సూచించారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

వర్గల్, అక్టోబర్ 5 : మండలంలోని మైలారం గ్రామంలో గురువారం మెడిసిటీ దవాఖాన వారి సౌజన్యంతో గ్రామస్తులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన పరీక్షలు చేశారు. మొత్తం 290 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. శస్త్రచికిత్సలు అవసరమున్నవారిని మెడిసిటీ దవాఖానకు రావాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి మంజులాకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు కుమ్మరి కనకయ్య, మెడిసిటీ వైద్యబృందం రాజరాజేశ్వరి, దీపిక, సంగీత, మార్కెటింగ్ వెంకటాద్రి, సురేశ్, రాజు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు సాధించిన యువతకు సన్మానం

జగదేవ్‌పూర్, అక్టోబర్ 5 : తెలంగాణ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పిస్తూ అండగా నిలుస్తున్నదని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేశ్, ఎంపీటీసీ కవితాశ్రీనివాస్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎక్బాల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కానిస్టేబుల్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉద్యోగం సాధించిన మండల కేంద్రానికి చెందిన గడ్డం నవీన్‌ను శాలువాతో సన్మానించారు. మునిగడప గ్రామంలో పోలీసు ఉద్యోగాలు సాధించిన తుప్ప గణేశ్, పరమేశ్వర్, గుర్రం భరత్‌కుమార్, రాఘవరెడ్డి, దర్శనం శ్వేతను పీఏసీఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌గౌడ్ శాలువాతో సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో మునిగడప సర్పంచ్ బాల్ లక్ష్మయ్య, ఉపసర్పంచ్ బింగి మల్లేశం, మాజీ సర్పంచ్ కరుణాకర్, వార్డు సభ్యులు మహేశ్, బుద్ధ సత్యం, శ్రీనివాస్, ప్రశాంత్, జితేందర్‌రెడ్డి, హరి, బాలకిషన్, శివలింగం, గుర్రం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**ఉద్యోగాల్లో సత్తాచాటిన ఎంజేపీ విద్యార్థినులు..**

వర్గల్, అక్టోబర్ 5 ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకాల్లో వర్గల్ మహాత్మాజ్యోతిబాపూలే డిగ్రీ కళాశాలకు చెందిన 8 మంది విద్యార్థినులు సత్తాచాటారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్‌రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థినులు కె.దివ్య(బీఏ), జె.సౌజన్య(బీబీసీ), ఎం.వనిత(ఎంపీసీ ఎస్), కె.సవిత(బీజడ్‌సీ), సీహెచ్. భాగ్యవతి (ఎంఎస్‌డీఎస్), సమ్మక్క(బీఏ), స్రవంతి(బీఏ), అనూష(బీఏ) కానిస్టేబుల్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులకు శుభాభివందనాలు తెలిపారు.

## మల్లుపల్లిలో వ్యక్తి అదృశ్యం

మిరుదొడ్డి, అక్టోబర్ 5 : ఇంటి నుంచి బయటకు వెళ్లి వ్యక్తి అదృశ్యమైన ఘటన మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై నరేశ్ వివరాల ప్రకారం.. మల్లుపల్లి గ్రామానికి చెందిన మచ్చ కనకయ్య(45) ఈనెల 3న తన తమ్ముడి కుమారుడిని బైక్‌పై ఎక్కించుకొని అల్వాల గ్రామంలో దర్వాజ చెక్కలు తీసుకురావడానికి వెళ్లాడు. అల్వాల గ్రామంలో పని కాకపోవడంతో బైక్‌పై ఇద్దరు వెనుదిరిగి లింగుపల్లి గ్రామం వద్దకు రాగానే తన తమ్ముడి కుమారుడికి బైక్‌ను అప్పగించి మండల కేంద్రమైన మిరుదొడ్డి బస్సు ఎక్కి వెళ్లాడు. నాటి నుంచి ఈనెల 5 వరకు కనకయ్య కోసం కుటుంబ సభ్యులు బంధుమిత్రుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. భార్య మచ్చ మరియమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అభివృద్ధిలో మర్కూక్ రాష్ట్రానికే ఆదర్శం

- సీఎం కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించాలి
- ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి
- మండలంలోని పలు గ్రామాల్లో నూతన పంచాయతీ భవనాలు ప్రారంభం



మర్కూక్ : ఇప్పగూడెం పాలకవర్గ సభ్యులతో ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, నాయకులు

మర్కూక్, అక్టోబర్ 5 : మండలంలోని గ్రామాలు అభివృద్ధిలో రాష్ట్రానికి దిక్సూచిగా మారాయని ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, భట్టు అంజిరెడ్డి అన్నారు. గురువారం మర్కూక్ మండలంలోని ఇప్పలగూడెం, అంగడికిష్టాపూర్, ఎర్రవల్లి, కర్కపట్ల గ్రామాల్లో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాలను ఆయన ప్రారంభించారు. దామరకుంటలో మహిళా సమైఖ్య భవనాన్ని ఎంపీపీ పాండుగౌడ్, జడ్పీటీసీ మంగమ్మారామచంద్రం, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణయాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీసీ చైర్మన్ మాట్లాడుతూ మర్కూక్ మండలం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు అన్ని వర్గాలకు లబ్ధిచేకూరేలా సంక్షేమ పథకాలు రూపొందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. తెలంగాణలో గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం లభిస్తున్నదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను గుర్తించి వారి అభివృద్ధికి బాటలు వేసేందుకు తెలంగాణ సర్కారు కృషి చేస్తున్నదన్నారు. అన్నదాతల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, పంట రుణమాఫీ చేసిన మహానాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు.

**స్వరాష్ట్రంలోనే పండుగలకు ప్రాధాన్యం..**

స్వరాష్ట్రంలో పండుగలకు సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పాములపర్తి, ఇప్పలగూడెం, దామరకుంట, శివారువెంకటాపూర్‌లో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మహిళలకు బతుకమ్మ చీరలు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు సత్యనారాయణ, పత్తి బాబు, ఎంపీటీసీలు చైతన్యాశంకర్‌రెడ్డి, ధనలక్ష్మీకృష్ణ, లక్కాకుల నరేశ్, సర్పంచులు ప్రసన్నాసుధాకర్‌రెడ్డి, నర్సింహులు, లక్ష్మీరాములుగౌడ్, గాయత్రీబాల్‌నర్సయ్య, మంజులానర్సింహులు, భాస్కర్, భాగ్యభిక్షపతి పాల్గొన్నారు.

**గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీలు అందజేత..**

వర్గల్, అక్టోబర్ 5 : మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న మొత్తం 742 మంది లబ్ధిదారులకు మండల పరిషత్ కార్యాలయంలో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. అనంతరం మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో నిర్మించిన నూతన పంచాయతీ భవనం ప్రారంభంతోపాటు ఆయా గ్రామాల్లో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ బాలమల్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఎంపీపీ లతారమేశ్‌గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు సంతోషావెంకటేశం, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



వర్గల్‌లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

**అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం..**

గజ్వేల్, అక్టోబర్ 5: తెలంగాణ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నదని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గడా కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు, క్రీడ సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి 10 వేల ఇండ్లను మంజూరు చేయడంతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గజ్వేల్ ప్రజలపై సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక అభిమానం ఉందన్నారు. ప్రతి లబ్ధిదారుడు త్వరగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షలు అందజేస్తున్నదని, పేదలకు ఇండ్ల నిర్మాణంలో కొంత ఆసరాగా ఉంటున్నదన్నారు. గ్రామాలకు ఉచితంగా పంపిణీ చేసిన క్రీడ సామగ్రితో యువకులు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జడ్పీటీసీ మల్లేశం, వైస్ ఎంపీపీ కృష్ణ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధు, సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, బాలచంద్రం, లక్ష్మణ్, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం

**ఎమ్మెల్సీ యాదవరెడ్డి**



దుద్దెడలో డీసీసీ బ్యాంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 5 : సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం కొండపాక ఉమ్మడి మండల వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులను జడ్పీటీసీ అశ్వినీ ప్రశాంత్, ఎంపీపీ ర్యాగల్ల సుగుణాదుర్గయ్య, వైస్ ఎంపీపీ దేవీ రవీందర్, ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ప్రారంభించారు. కుకునూరుపల్లి మండలంలోని బొబ్బాయిపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనం, కొండపాక మండలం బందారంలో గ్రామ పంచాయతీ భవనం, రెడ్డి సంఘం, ముదిరాజ్ సంఘం, గౌడ సంఘం, కురుమ సంఘం, రజక సంఘం భవనాలను ప్రారంభించారు. దర్గా గ్రామంలో మహిళా సంఘం భవనం, బీసీ కమ్యూనిటీ హాల్, దుద్దెడలో డీసీసీబీ బ్యాంకు, యాదవ సంఘం భవనాన్ని ప్రారంభించారు. రాంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం, మహిళా సంఘం భవనం, కురుమ సంఘం భవన నిర్మాలకు భూమిపూజ చేశారు. అనంతరం నూతనంగా ఏర్పడిన గిరాయిపల్లి, దమ్మక్కపల్లిలో గ్రామ పంచాయతీ భవనాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో కొండపాక ఉమ్మడి మండల వ్యాప్తంగా నిధులు వరదలా వస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఉమ్మడి మెదక్ జిల్లాలో 5 నూతన డీసీసీ బ్యాంకులు ఏర్పాటు చేయగా, సిద్దిపేట జిల్లాలో 3 బ్యాంకులు ఏర్పాటు చేసిందన్నారు. అందులో ఒకటి దుద్దెడలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రైవేట్ బ్యాంకులకు దీటుగా డీసీసీబీ సేవలు అందిస్తున్నాయని, ఈ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్‌ఆర్‌జీఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణారవీందర్, భారత జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల ప్రశాంత్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షురాలు చిట్టి మాధురి, ఎంపీటీసీల మండలాధ్యక్షుడు చింతల సాయిబాబా, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## నేడు ఎల్ఐసీ ఏజెంట్ల ఆత్మీయ సమ్మేళనం

హుస్నాబాద్, అక్టోబర్ 5 : పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో హుస్నాబాద్ ఎల్ఐసీ బ్రాంచి పరిధిలోని ఏజెంట్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామ్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు పట్టణంలోని డిపో వెనకాల నిర్మించిన పబ్లిక్ పార్కు ప్రారంభం, హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు నాగారం రోడ్డులోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరుగనున్న ఎల్ఐసీ ఏజెంట్ల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు. ఆయా కార్యక్రమాలకు పట్టణంలోని బీఆర్ఎస్ నాయకులు, ఎల్ఐసీ ఏజెంట్లు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.



దుబ్బాక టౌన్ : క్రీడా సామగ్రి అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత

## క్రీడలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

దుబ్బాక టౌన్, అక్టోబర్ 5 : విద్యార్థులు, యువతలో మానసికోల్లాసాన్ని కలిగించేందుకు ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తున్నదని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక మున్సిపాలిటీలోని 5 పాఠశాలలకు క్రీడా సామగ్రిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఈటీలకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నదన్నారు. యువత క్రీడలపై దృష్టి పెట్టేలా క్రికెట్, వాలీబాల్, షటిల్, డంబుల్స్ వంటి పరికరాలను ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఎం ఈవో ప్రభుదాస్, కమిషనర్ గణేశ్‌రెడ్డి, కౌన్సిలర్లు దేవుని లలిత, ఇల్లందుల శ్రీనివాస్, బాలకృష్ణ, కనకయ్య, పెంటమ్మ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**క్రీడలు మానసికోల్లాసానికి దోహదం**

మిరుదొడ్డి, అక్టోబర్ 5 : క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని ఎంపీపీ గజ్జల సాయిలు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు అన్నారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు 24 రకాలు క్రీడా సామగ్రిని ప్రభుత్వం ఆయా గ్రామాల సర్పంచులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.